విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి

కలెక్టర్ సూర్యకుమారి

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: ప్రతీ విద్యార్థీ పుస్తక పఠనాన్ని అలవర్చు కోవాలని కలెక్టర్ ఎ.సూర్యకుమారి పిలుపునిచ్చారు. పుస్తకాలు జ్ఞాన సముపార్జనకు సోపానాలని ఆమె పేర్కొన్నారు. స్థానిక అయ్యప్పనగర్‌లోని ఎపి మోడల్ స్కూలులో సోమవారం నిర్వహించిన 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి పుస్తకాలు ఒక మార్గమని సూచించారు. ప్రతీదీ స్వయంగా చూసి, అనుభవించి తెలుసుకోవడం కంటే, పుస్తకాలను చదవడం ద్వారా కూడా ఆయా అంశాలపట్ల అవగాహన కల్పించుకోవచ్చునని చెప్పారు. పాఠశాలల్లో పుస్తకాల క్లబ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతీ విద్యార్థి 10తరగతికి వచ్చేటప్పటికే ఒక స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని, దానిని సాధించేవిధంగా తమ విద్యాప్రణాళికను రూపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు.



జిల్లా విద్యాశాఖాధికారి కె.వెంకటేశ్వర్రావు మాట్లాడుతూ, ప్రతీఒక్కరికీ పుస్తక పఠనం చాలా అవసరమని అన్నారు. ప్రతిరోజూ పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని, కొత్త అంశాలను తెలుసుకోవడమే కాకుండా, కొత్తకొత్త పదాలను నేర్చుకోవాలని సూచించారు. ఎంతోమంది మేధావులు, రచయితలు, మహనీయులు, తాము తెలుసుకున్న అంశాలను, అధ్యయనాన్ని పుస్తకాల రూపంలో పొందుపరుస్తారని, వాటిని చదవడం ద్వారా ఆ జ్ఞానాన్ని సులువుగా సంపాదించవచ్చని సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎస్.లలిత, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రుక్సానా సుల్తానా, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రంలోని మిగులభూముల కొరకే రీ సర్వే

సీపీఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ

విశాలాంధ్ర-రామభద్రపురం: రాష్ట్రంలో ఉన్నటువంటి మిగులు భూములు కొరకే రీ సర్వే ప్రభుత్వం చేపడుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ అన్నారు. సోమవారం మండల కేంద్రం లో తాసిల్దార్‌కు కొట్టక్కి, భూములపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ కాకర్లవలసలో 537, 535లో ఉన్నటువంటి 65 మంది రైతులు యొక్క భూములు ను రీ సర్వే లో భాగంగా వారికి అప్పజెప్పాలని కోరారు. ఈ భూమిపై గత 15 సంవత్సరాల నుంచి పోరాటాలు జరుపుతూనే ఉన్నామని రెవిన్యూ అధికారులు కనీసం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని ఆశ్చర్యం వక్తం చేశారు. సాలూరు గ్రామానికి చెందిన విశ్రాంతి ఉద్యోగి టి నాగరాజు అతను భార్య బాలమ్మ లు కలిసి కొంతపురం కొంత ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని సాగుచేస్తున్నప్పటికీ రెవెన్యూ అధికారులు వారిపై ఎందుకు కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకంజ వేస్తున్నారని ప్రశ్నించారు. 65మంది రైతులకు ఇంతవరకు భూమి అప్పగించకపోవడం దారుణమని అన్నారు. రీ సర్వే పారదర్శకంగా చేపట్టి ఒక్కొక్కరికి ఎకరా చొప్పున తాసిల్దార్ అప్పగించాలని అన్నారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. రెవెన్యూ అధికారులు పెత్తందారులు ఇచ్చే పైసలకు కక్కుర్తి వారికి కొమ్ములు కాస్తున్నారని అన్నారు జిల్లా సహాయ కార్యదర్శి ఆనందరావు మాట్లాడుతూ డబ్బులకు కక్కుర్తి పడి గతంలో ఉన్నటువంటి తాసిల్దారులు సిపిఐ నాయకులపై కేసులు పెట్టారని ఆ కేసులకై ఇప్పటికీ కోట్లు చుట్టూ తిరుగుతున్నామన్నారు. సమగ్రవంతంగా భూ సర్వే చేపట్టి 65 మంది రైతులకు న్యాయం చేసే వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. కార్యక్రమంలో సామి రెడ్డి అప్పలనాయుడు అలమండ సోములు పాల్గొన్నారు.

లోక్ అదాలత్ ద్వారా 47,000 కేసులు పరిష్కరించాం

రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: రాష్ట్రంలో లోకదాలత్ ద్వారా పరిహారం చెల్లించదగిన 47,000 కేసులను పరిష్కరించినట్లు రాష్ట్ర డిజిపి కె.వి రాజేంద్రనాథ్ రెడ్డి స్పష్టం చేశారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో పోలీస్ శాఖ ఇటువంటి కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం లేదని తెలిపారు. పోలీసులు చట్ట ప్రకారం వ్యవహరిస్తున్నారు తప్ప ఎటువంటి కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం లేదని అన్నారు. రాష్ట్రంలో సారా అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టడం వలన 80% గ్రామాల్లో నాటు సారాను అరికట్టామని, సారా తయారు చేసే వారికి ఇతర ఉపాధి మార్గాలను ఏర్పాటు చేశామని చెప్పారు. గంజాయి నరికట్టేందుకు గిరిజన గ్రామాల్లో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో మహిళలపై అత్యాచారాలతో పాటు హత్యలు, హత్యాయత్నాలు గణనీయంగా తగ్గాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర శాంతి భద్రతల విభాగం అదనపు డీజీ డాక్టర్ రవిశంకర్, విశాఖ రేంజ్ డీఐజీ ఎస్. హరికృష్ణ, జిల్లా ఎస్పీ ఎం. దీపిక పాల్గొన్నారు.

నేడు జిల్లాకు మంత్రి బొత్స సత్యనారాయణ

విశాలాంధ్ర-విజయనగరం: రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మంగళవారం ఉదయం జిల్లాకు వస్తున్నారు. మంత్రి మంగళవారం ఉదయం 7 గంటలకు జిల్లా కేంద్రంలోని తన నివాసానికి చేరుకుంటారు. ఉదయం 10-30 గంటలకు గరివిడి మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 3-00 గంటలకు విజయనగరంలో బయలుదేరి విశాఖ మీదుగా సాయంత్రం కు విజయవాడ చేరుకుంటారు.

కలెక్టరేట్ స్పందనకు 155 వినతులు



విశాలాంధ్ర-విజయనగరం: సోమవారం కలెక్టరేట్ నందు నిర్వహించిన స్పందన కు ప్రజల నుండి 155 వినతులు అందాయి. వీటిలో వైద్య శాఖకు 32, డిఆర్‌డిఏ కు 17, డిపిఓ కు 5, హౌసింగ్‌కు 7, మున్సిపల్ శాఖ కు 13 అందగా అత్యధికంగా రెవిన్యూకు సంబంధించి 74 వినతులు, మాన్యువల్ గా 7 అందాయి. ముఖ్యంగా సదరం, పింఛన్లు, ఇళ్ల స్థలాలు, భూ సమస్యలు, గృహాల కోసం విజ్ఞప్తులు వచ్చాయి. ఈ వినతులను కలెక్టరు ఎ.సూర్యకుమారి, జె.సి మయూర్ అశోక్, ఉప కలెక్టర్లు సుదర్శనదొర, సూర్యనారాయణ, పద్మావతి స్వీకరించారు. రీ ఓపెన్ వినతుల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి అర్థవంతమైన సమాధానాలను ఇవ్వాలని కలెక్టర్ సూచించారు.

నేడే క్రికెట్ క్రీడాకారుల ఎంపిక

విశాలాంధ్ర-భోగాపురం : రాష్ట్రస్థాయిలో నిర్వహించనున్న సీఎం ప్రైజాయనీ టోర్నమెంట్ సంబంధించి నెల్లిమర్ల నియోజకవర్గ క్రికెట్ క్రీడాకారుల ఎంపికలు 15 నవంబర్ 2022 న భోగాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో 10 గంటలకు నిర్వహించనున్నట్లు నియోజకవర్గ క్రికెట్ ఇంచార్జ్ లీలాకృష్ణ.తెలిపారు. ఈ ఎంపికలకు కేవలం 17 సంవత్సరాలు దాటిన బాలురు మాత్రమే అర్హులు. ఎంపికకు వచ్చు క్రీడాకారులు తెల్లని యూనిఫాం, సొంతకిట్, ఆధార్ కార్డు, ఒక పాస్పోర్టు సైజ్ ఫోటో తో హజరుకావలన్నారు.

జీవో లు ఇచ్చినా పెంచని జీతాలు

వర్కర్స్ శ్రమ ని దోచుకుంటున్న సర్కార్ : ఏఐటీయూసీ ఆగ్రహం

విశాలాంధ్ర-విజయనగరం: ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న బడుగు, బలహీన వర్గాలకు చెందిన కాంట్రాక్టు పారిశుద్ధ్య కార్మికులకు, సెక్యూరిటీ గార్డులకి, పెస్ట్ కంట్రోల్ వర్కర్స్ కి వేతనాలు పెంచుతున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం జీ.వో లు ఇచ్చినా జీతాలు పెంచకుండా కార్మికుల శ్రమను దోచుకుంటారా అని ఏఐటియుసి ఉమ్మడి జిల్లాల ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న దశలవారీ పోరాటాల్లో భాగంగా సోమవారం ఉదయం విజయనగరం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి కలెక్టర్ ఎ.సూర్యకుమారి కు వినతిపత్రాన్ని అందజేశారు.. అనంతరం ఏఐటియుసి ఉమ్మడి జిల్లాల ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ మాట్లాడుతూ జిల్లా ప్రభుత్వ, ఘోషా, పి.హెచ్.సి, సిహెచ్‌సి, ఏరియా ఆసుపత్రులల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ పారిశుద్ధ్య, పెస్ట్ కంట్రోల్ వర్కర్లకు ప్రభుత్వం జారీ చేసిన 549 జీవో ప్రకారం కాంట్రాక్ట్ వర్కర్స్ కి 16వేలు, సెక్యూరిటీ గార్డులకి జి.ఓ నెం. 43 ప్రకారం జోన్ 1 వారికి 11,912, జోన్ 2 వారికి 11162 , జోన్3 10,912 జీతాలు ప్రకటించి ప్రభుత్వం ఒక ప్రైవేటు కాంట్రాక్టరు చేతిలో పెట్టడం దారుణమన్నారు. కాంట్రాక్టరు చేతిలోకి వెళ్లిన తర్వాత పెరిగిన వేతనాలు ఇవ్వకుండా ప్రతి నెలా సక్రమంగా జీతాలు చెల్లించకపోవడం వలన నేడు ప్రభుత్వాలు పెంచుతున్న ధరల భారలను తట్టుకోలేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టరు మారిన తర్వాత 17 మాసాలు నుంచి పి ఎఫ్ ఎంత జమ అవుతుందో, ఈఎస్ఐ ఎంత కటింగ్ చేస్తున్నారో ఇంతవరకు పే స్లిప్పులు ద్వారా తెలియజేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని లేనిచో రానున్న రోజుల్లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఉద్యమం తీవ్రతరంగా మారుతుందని హెచ్చరించారు. వర్కర్స్ తో కాయా కల్పలాంటి పనులు చేయించుకుని అవార్డులు అధికారులకి, కష్టించి పనిచేస్తున్న వర్కర్స్ కి వేధింపులు, ఆకలి మిగులుతుందన్నారు. తక్షణమే అధికారులు స్పందించి పెరిగిన జీవో ల ప్రకారం కాంట్రాక్టర్లు చేత జీతాలు ఇప్పించాలని లేనియెడల ఈ దశల వారి పోరాటం మరింత ఉధృతం చేస్తామని అన్నారు. ఆ నేపద్యంలో రోగులకు జరగబోయే ఇబ్బందులకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ నేతృత్వంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎస్.రంగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు బి. రామునాయుడు, జె. కామేష్, మున్సిపల్ యూనియన్ నాయకులు కళ్యాణ్ శ్రీను మరియు వర్కర్స్ పాల్గొన్నారు.

కలెక్టర్ కు వినతిపత్రం అందిస్తున్న అశోక్

16, 17 తేదీల్లో ప్రాంతీయ పాలిటెక్ ఫెస్ట్-2022

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఆశారమణి

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ ఆదేశాల మేరకు నవంబరు 16, 17 తేదీల్లో నగరంలోని ఎం.ఆర్.ఏ.జి.ఆర్. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పాలిటెక్ ఫెస్ట్-2022 నిర్వహి స్తున్నట్టు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ జె.ఆశారమణి వెల్లడించారు. పాలిటెక్నిక్ విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడం, వారిలోని వినూత్న స్ఫూర్తిని ప్రదర్శించడానికి ఒక వేదికను అందించాలనే లక్ష్యంతో పాలిటెక్నిక్ కళాశాలల్లో వార్షిక శాస్త్ర సాంకే తిక ఉత్సవాలను నిర్వహించేందుకు సాంకేతిక విద్యాశాఖ నిర్ణయించిందన్నారు. దీనిలో భాగంగా ఈ రెండు రోజుల ప్రదర్శన నిర్వహి స్తున్నట్టు తెలిపారు. విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లోని 22 ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులు ఈ రెండురోజుల ప్రదర్శనలో పాల్గొంటున్నారని తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ ప్రదర్శనలో 5 ప్రభుత్వ, 17 ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలల నుంచి 220 మంది విద్యార్థులు పాల్గొం టున్నారని, సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్ విభాగాల్లో 54 ప్రాజెక్టులు ప్రదర్శించనున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల్లో ఆవిష్కరణల సంస్కృతిని మెరుగుకుకి, సాంకేతిక విజ్ఞాన ప్రదర్శ నల్లో పాల్గొనే అలవాటును ప్రోత్సహిం చడానికి ఒక ప్రయత్నంగా సాంకేతిక విద్యాశాఖ ఈ పాలిటెక్ ఫెస్ట్ ను నిర్వహిస్తోందన్నారు. ఈ ప్రదర్శనల్లో రెండు ఉత్తమ మోడల్ లను ఎంపికచేసి నగదు బహుమతిగా మొదటి ప్రాజెక్టుకు రూ.25,000, రెండవ ప్రాజెక్టుకు రూ.10,000 బహుమతులు అందజేస్తున్నట్టు పేర్కొన్నారు. విజయవాడలో ఈనెల 24 నుంచి 26వరకు జరిగే రాష్ట్రస్థాయి టెక్ ఫెస్ట్‌లో పాల్గొనే 15 ఉత్తమ ప్రాజెక్టులను ఈ పాలిటెక్ ఫెస్ట్‌లో ఎంపిక చేయనున్నట్టు పేర్కొన్నారు.రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపి బెల్లాన చంద్రశేఖర్, ఇతర ప్రజాప్రతినిధులు ఈనెల 16న జరిగే ఫెస్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరు కానున్నట్టు వెల్లడించారు. సమావేశంలో చినమేరంగి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.విజయలక్ష్మి, ఫెస్ట్ కో ఆర్డినేటర్ సి.వి.రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు గ్రంథాలయాలపై ఆసక్తి పెంచాలి

జామి మేజర్ పంచాయతీ ఇవో శ్రీదేవి



విశాలాంధ్ర-జామి: గ్రంథాలయాలు అనేక విజ్ఞానకర విషయాలను నేర్పే బాండాగారాలని, నేటి విద్యార్థులకు ఈగ్రంథాలయాల ఆవశ్యకతను వివరించి వాటిపై ఆసక్తిని కలిగించేలా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జామి మేజర్‌పంచాయతీ ఇవోశ్రీదేవి సూచించారు. మండలకేంద్రమైన జామిలోని శాఖా గ్రంథాలయంలో సోమవారం 55వ గ్రంథా లయ వారోత్సవాలను ప్రారంభించారు. గ్రంథాలయాధికారిణి మేరీ నిర్మల అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ఇవో శ్రీదేవి ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి వారోత్సవాలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అన్ని అంశాలపై అవగాహన కలిగించేందుకు గ్రంథాలయాలలో అనేక పుస్తకాలు, దిన పత్రికలు ఉంటాయన్నారు. వాటితోపాటు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను తెలియజేస్తూ వారిని పరీక్షలకు సిద్ధంచేసే మెటీరియల్ అందుబాటులో ఉంచడం జరుగుతోందన్నారు. వారోత్సవాల సందర్భంగా పలు రకాల కార్యక్రమాలను చేపట్టనున్నట్లు గ్రంథాలయాధికారి వివరించారు. ఈకార్యక్రమంలో స్థానిక పెద్దలు చుక్క సూర్యనారాయణ, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

సివిల్ అసిస్టెంట్ సర్జన్ గా డాక్టర్ అనూజ కుమార్ రాయి



విశాలాంధ్ర-గజపతినగరం: మండ లంలోని మరుపల్లి పీహెచ్సీ లో ఇటీవల పీజీ కోర్స్ కు బదిలీపై వెళ్లిన డాక్టర్ నాగరాజుకు బదులు కొత్తగా డాక్టర్ అనూ జ కుమార్ రాయి సివిల్ అసిస్టెంట్ సర్జన్ గా సోమవారం బాధ్యతలు స్వీకరించారు.

వాలీబాల్ పోటీల్లో జిల్లాస్థాయికి ఎంపికైన అభి



విశాలాంధ్ర-తెర్లాం: మండలం కాగాం గ్రామంలో సామాన్య పేద కుటుంబం కు చెందిన కిళ్ళాన గోపి, అరుణ దంపతులకు జన్మించిన కిల్లాన అభి వాలీబాల్ పోటీల్లో మండల స్థాయి నుండి గెలుపొంది జిల్లా స్థాయి కి అర్హత సాధించాడు. అభి జెడ్పీ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు. పాఠశాల హెచ్ఎం పద్మజ రాణి , వ్యాయామ ఉపధ్యాయలు యందవ శ్రీనివాసరావుతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ సర్పంచ్ ఎం.శేషగిరి మరియు పెద్దలందరూ కిల్లానా అభిని అభినందించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకై కలెక్టర్‌కు టీడిపి వినతి

విశాలాంధ్ర-విజయనగరం రూరల్: ఖరీఫ్ ధాన్యం కొనుగోలులో రైతులకు అన్యాయం జరగకుండా చూడాలని కోరుతూ టీడిపి నాయకులు కలెక్టర్ సూర్యకుమారిని కోరారు. ఈ మేరకు స్పందన కార్యక్రమంలో వినతిపత్రం అందించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. అవగాహన లేని సచివాలయ సిబ్బందితో ధాన్యం కొనుగోలు చేయంచడం సరికా దని, ఈ విషయంలో ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. గతంలో వలే అనుభవజ్ఞుల ఆధ్వ ర్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని, ఇప్పటికే నష్టాల తో దిగులు చెందుతున్న రైతులు మరింత కుంగుబాటుకు గురవ్వకుండా చూడా ల్సిన బాధ్యత, ప్రభుత్వానిది, అధికారులదేనన్నారు. అదేవిధంగా గత బకాయిలను కూడా రైతులకు చెల్లించాలని విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో పలువురు టీడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .



ఘనంగా 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



బొబ్బిలి : పట్టణం జండా మహల్ జంక్షన్ వద్ద ప్రజా గ్రంథాలయంలో సోమవారం 55 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు, బాలల దినోత్సవం కార్యక్రమం లైబ్రరీ ఇంచార్జ్ స్వర్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి గా 29వ వార్డ్ ఇంఛార్జి రేజేటి ఈశ్వర్ రావు పిల్లలు అందరూ స్మార్ట్ ఫోన్స్ లో వినడమే కాకుండా పుస్తక పఠనం చేసి విజ్ఞానము సంపాదించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో గ్రంథాలయ సిబ్బంది బొత్స రాజు, గోవిందరావు ,మహేష్ మాస్టర్, విద్యార్థులు , చిన్నారులు పాల్గొన్నారు.

18న చిన మేరంగిలో జాబ్ మేళా......



విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్/బెలగాం ఈ నెల 18న జిఎంవలస మండలం చిన మేరంగిలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు.జాబ్ మేళా పోస్టర్ ను సోమ వారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ విడుదల చేశారు. ఈ నెల 18న చిన మేరంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగే జాబ్‌మేళాలో నిరుద్యోగులు పాల్గొనాలని ఆయన కోరారు. సాలూరు, చెన్నై, హైదరాబాద్, విశాఖపట్నం,తుని, విజయవాడ, తిరుపతి, శ్రీసిటీ వంటి నగరాలలో ప్రముఖ కంపెనీలలో ఖాళీలను భర్తీచేస్తున్నామని తెలిపారు. పది, ఇంటర్మీడియట్, డిగ్రీ, ఐటిఐ, డిప్లొమా, బీటెక్ చదివిన అభ్యర్థులు అర్హులని అన్నారు. వేతనం పది వేల నుండి ముప్పై వేల వరకూ ఉంటుందని వివరించారు. కనీసం పది చదివిన వారికి కనీసం రూ.10 వేలు వేతనంతో కూడిన ఉద్యోగ అవకాశం ఉంటుందని అన్నారు. జిల్లాలో నిరుద్యోగులైన అభ్యర్థులు ఈ కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. అభ్యర్థులు వారి బయోడేటా, ఒరిజినల్ సర్టిఫికెట్స్, జిరాక్స్ లు ,ఫొటోలు తీసుకురావాలని వివరించారు. వివరాలకు 8978878557, 6305110947, 6303493720, 8555909899 నెంబర్ లలో సంప్రదించాలని తెలిపారు..

చెరకుబకాయి చెల్లింపులు చేయండి



విశాలాంధ్ర-పార్వతీపురం: ఎన్‌సిఎన్ చక్కెర కర్మాగార పరిధిలోని చెరకు రైతుల బకాయిలు 3కోట్ల 87లక్షల రూపా యలు తక్షణమే రైతులకు చెల్లింపుచేయాలని రైతుసంఘం నాయకులు రెడ్డి లక్ష్మునాయుడు, బంటుదాసు, కొల్లి గంగునాయుడులు విజ్ఞప్తి చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ స్పందనలో జాయింట్ కలెక్టర్ ఆనంద్ కు వినతిపత్రాన్ని అందజేసి రైతుల బాధలను విన్నవించారు. దీంతోపాటు సంకిలి ప్యారీ చక్కెర కర్మాగారంకు చెరకును దళారుల ద్వారాకాకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలుద్వారా కొనుగోలుచేసి తరలించే చర్యలు తీసుకోవాలని కోరారు.

మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలి : సీపీఐ



విశాలాంధ్ర,పార్వతీపురం/కొమరాడ: ఏనుగు దాడిలో మృతి చెందిన దాసరి గోవింద్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ విధాలా ఆదుకోవాలని సీపీఐ కార్యదర్శి కూరంగి మన్మదరావు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోటజీవన్నలు డిమాండ్ చేశారు. సోమవారం వారు కల్లికోట గ్రామానికి వెళ్లి దాసరి గోవింద్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈసందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ఏనుగులకు ఇంకాఎంతమంది బలవ్వాలని ప్రశ్నించారు. అధికారుల నిర్లక్ష్యం ఇంకెంతకాలమని సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికే ఏనుగుల దాడిలో 8మంది మనుష్యులు మృత్యువాత పడ్డారని, 18పశువులుచనిపోయావని, వందల ఏకరాల పంటలు నష్టపోయిన ప్రభుత్వము తరలించే చర్యలు తీసుకోక పోవడం ఎంతో దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో ఏనుగుల గుంపును తరలించాలని కోరుతూ త్వరలోనే ఆందోళన చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య,జిల్లా సమితి సభ్యులు మర్రిసీతారాం బీటీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఎం కృష్ణారావుపై ఫోక్స్ చట్టం కింద కేసు నమోదు

ఫలించిన ఎఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి, గిరిజన, మహిళా, యువజన సంఘాల పోరు

విశాలాంధ్ర-బెలగాం : కురుకుట్టి ఆశ్రమ పాఠశాల హెచ్ఎం టి. కృష్ణారావును సస్పెండ్ చేసి అరెస్టు చేయాలని కోరుతూ విద్యార్థులు, ఎఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, గిరిజన సంక్షేమ సంఘం, యువజన సంఘం, గిరిజన విద్యార్థి సంఘం, ఐద్వా, ప్రగతిశీల మహిళా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం మన్యం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నాపై స్పందించిన కలెక్టర్ నిశాంత్ కుమార్ హెచ్ఎం కృష్ణారావుపై ఫోక్స్ చట్టం కింద కేసు నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. దానిపై నాయకులు కలెక్టరుకు కృతజ్ఞతలు తెలిపి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ సాలూరు మండలం కురుకుట్టి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులపై హెచ్ఎం కృష్ణారావు లైంగిక వేధింపులకు పాల్పడినట్టు విద్యార్థులు నాయకులకు వ్రాత పూర్వకంగా తెలిపారని, ఈ విషయంపై ఉన్నత అధికారులకు తెలియపరిచి, దపతఫాలుగా అనేక రూపాలలో కృష్ణరావును సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థుల తరపున వివిధ సంఘాలు విన్నవించుకోవడం జరిగిందని, దీనిపై అక్టోబర్ 31న స్పందించిన ఐటిడిఎ పివో మహిళా కమిటీ ద్వారా విచారణ చేపట్టి తగిన చర్యలు చేపడతామని తెలిపారని, సెప్టెంబర్ 14న బయటపడిన ఈ సంఘటన నవంబర్ 5న విచారణ కమిటీ విద్యార్థులతో విచారణ చేపట్టిందని, విచారణలో విద్యార్థులందరూ వాస్తవాలు తెలపడంతో కృష్ణారావుపై కలెక్టర్ నిశాంత్ కుమార్ ఫోక్స్ చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఆదేశాలు జారీ చేస్తున్నట్లు తెలిపారని, ఇది విద్యార్థుల ఆత్మగౌరవ పోరాటానికి నిదర్శనమన్నారు. కృష్ణారావును ఈ సంఘటన నుండి తప్పించుటకు అనేకమంది ఎన్నోప్రయత్నాలు చేస్తున్నప్పటికీ కూడా విద్యార్థుల పోరాటమే గెలుపొందిందన్నారు. ఇప్పటికే ఈ వేధింపులు తాళలేక కురుకుట్టి పాఠశాల 10వ తరగతి విద్యార్థిని చదువు మానివేసిందని తెలిపారు. దీని ప్రభావం ఇతర విద్యార్థులపై కూడా చూపుతుందని, ప్రతి మహిళా సంక్షేమ వసతి గృహాల్లో దిశా కమిటీలు వేయాలని, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపాల వలనే ఈ దుర్ఘటనలు జరుగుతున్నాయని, పర్యవేక్షణలో విద్యార్థులతో సంప్రదింపులు చేసి స్థానిక సమస్యలు పరిష్కరింప చేయాలని డిమాండ్ చేశారు. భయాందోళనకు గురై చదువును మధ్యలోనే మానివేసిన 10వ తరగతి విద్యార్థినిని మరల పాఠశాలలో చేర్పించే విధంగా అధికారులే బాధ్యత వహించాలని కోరారు. కార్యక్రమంలో ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బిటి నాయుడు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి. పండు, పి. రాజశేఖర్, గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్, అధ్యక్షులు టి. సాయిబాబు, నాయకులు పల్ల సురేష్, డి. సీతారాం, గిరిజన విద్యార్థి సంఘం నాయకులు సిహెచ్. సీతారాం, ఆదివాసీ గిరిజన సంఘ నాయకులు ఎం. గిరిధర్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు రెడ్డి శ్రీదేవి, ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు దుర్గా, గిరిజన యువజన సంఘం నాయకులు కె. చిన్నారావు, రైతు కూలీ సంఘం నాయకులు బొత్స సత్యనారాయణ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు



విశాలాంధ్ర-పాచిపెంట: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి లక్ష్మీకాంత్ అన్నారు మండల కేంద్రమైన పాచిపెంటలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాదారు శాఖ గ్రంథాలయాల ద్వారా చదువుకున్న విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు భక్తి భావాలతో కూడుకున్న పుస్తకాలను అందించడం జరుగుతుందని అన్నారు చదువుకున్న ప్రతి విద్యార్థి ప్రతిరోజు గ్రంథాలయంలో ఉన్నటువంటి పేపర్లను పుస్తకాలను చదవటం ద్వారా ఎంతో అభివృద్ధి చెంది మంచి ఉద్యోగాలలో స్థిర పడేందుకు దోహదం చేస్తాయని అన్నారు. ఈనెల 14 నుండి 20వ తారీకు వరకు జరగబోయే గ్రంథాలయ వారోత్సవాలలో చదువు కున్న యువత అందరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ దండి ఏడుకొండలరావు ఏఎస్ఐ కే నాయుడు వైయస్సార్సీపి జిల్లా ప్రతినిధి డోల బాబ్జి పదవి విరమణ ఉద్యోగి గణపతి రావు మాస్టారు విద్యావాచస్పతి పి.కృష్ణాజీరావు తో పాటు పలువురు పాల్గొన్నారు. ప్రారంభ కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మీకాంత్, ఎంపీటీసీ ఎం. నాయుడు, ఎంపీటీసీ డి. ఏడుకొండలు, డోల బాబ్జి, గణపతి మాస్టారు,కృష్ణాజీ మాస్టారు, రమేష్ మాస్టారు, బ్రాంచి లైబ్రేరియన్ కె. ఉదయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు, జ్యోతి ప్రజ్వాలన ఎంపీడీఓ లక్ష్మీకాంత్ చేసి వారోత్సవాలను ప్రారంభించారు. విద్యార్థిలతో వివిధ దేశ నాయకుల వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది...

అంగన్వాడీ కేంద్రాల తనిఖీ



విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని ఆర్ వెంకమ్మపేట గ్రామ పంచాయతీ లోని చెత్త సంపద కేంద్రాన్ని ఎంపిడిఓ కృష్ణ మహేశ్ రెడ్డి, మండల పంచాయతీ విస్తరణఅధికారి వర్మలు సోమవారం పరిశీలించారు. గ్రామ పంచాయతీలో చేపట్టిన అభివృద్ధిపనులు, చెత్తసంపద కేంద్రనిర్వహణ, సచివాలయం సిబ్బంది తదితర అంశాలపై చర్చించారు. అనంతరం గ్రామంలోని రెండు అంగన్వాడీ కేంద్రాలను తనిఖీలు నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రజని,క్లాప్ మిత్రలు, అంగన్వాడి సిబ్బంది హాజరయ్యారు.

ప్రజల వద్దనే సమస్యల పరిష్కారం : ఎమ్మెల్యే జోగారావు



విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: ప్రజల వద్దనే ప్రజా సమస్యల పరిష్కారం చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే అలజంగి జోగా రావు అన్నారు. సోమవారం మండలంలోని కృష్ణ పల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమమును నిర్వహించారు. ఎమ్మెల్యే జోగారావు దృష్టికి ఎస్సి కాలనీలో వచ్చిన మచినీటి సమస్య పరిష్కారం కొరకు అప్పటికప్పుడే ఆర్డబ్ల్యుఎస్ ప్రాజెక్ట్ డిఈ, ఏఈ అధికారులను గ్రామంలో సమస్య ఉన్న చోటకే పిలిపించి ప్రజల సమక్షంలోనే పరిష్కారం కొరకు వారితో చర్చించి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలనీ అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో సర్పంచ్ బోనురామినాయుడు ఎంపీటీసీ భూతాల సుందరి ఎంపీపీ మజ్జి శోభ రాణి వైస్ ఎంపీపీ సిద్ద జగన్నాథ రావు ఏఎంసి చైర్ పర్సన్ భాగ్యశ్రీ వైసిపి మండల కన్వీనర్ బొమ్మి రమేష్ వివిధ గ్రామాల ఎంపీటీసీలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



విశాలాంధ్ర-సాలూరు టౌన్ : నేటి బాలలు రేపటి పౌరులుగా వెలగాలని సిడిపిఓ సత్యవతి పేర్కొన్నారు. సోమవారం 23వ వార్డు రామా కాలనీలో బాలల దినోత్సవం సందర్భంగా అంగన్వాడీ 3 కేంద్రంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా సిడిపిఓ సత్యవతి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో బాలలతో ఝాన్సీ లక్ష్మీబాయి, అల్లూరి సీతారామరాజు, జవహర్లాల్ నెహ్రూ, మదర్ తెరిస్సా, వివిధ రకాల దేశ నాయకుల వేషధారణ ధరించి బాలల దినోత్సవం వేడుకను నిర్వహించాము అని అన్నారు. ఈనాటి బాలలు రేపటి బావి తరాలకు దిక్సూచిగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ భారతి, ప్రాజెక్ట్ అధ్యక్షురాలు బలగా రాద, తదితరులు పాల్గొన్నారు.

549 జీవో ప్రకారం ఆసుపత్రి కాంట్రాక్టు పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలిచ్చే వరకు ఉద్యమం : ఏఐటీయూసీ



విశాలాంధ్ర-బెలగాం: ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులకు 549 జీవో ప్రకారం వేతనాలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఉమ్మడి జిల్లా కార్యదర్శి తోట జీవన్న డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం పార్వతీపురం మన్యం జిల్లా కేంద్ర ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.వాగ్దేవికు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులు, సెక్యూరిటీ గార్డులు, పెస్ట్ కంట్రోల్ కార్మికులకు పెంచిన వేతనాలు ఇవ్వకుండా తాత్సారం చేస్తున్నందుకు నిరసనగా ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో దశలవారీ పోరాటాలకి సిద్ధమయ్యామని తెలిపారు. కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికుల నాయకులు కుమారమ్మ, సావిత్రి, తవుడమ్మ, కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గరుగుబిల్లి సూరయ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదం లో ఇద్దరికి గాయాలు



విశాలాంధ్ర-కురుపాం: మూలుగూడ జంక్షన్ లో ఎదురెదురుగా వస్తున్న కారు, బైక్‌ను ఢీ కొట్టడంతో బైక్‌పై ఉన్న ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.. సోమవారం పొడి పంచాయతీ బూర్జమానుగూడ కిచెందిన సోమయ్య తన భార్య తజ కలిసి కురుపాం నుంచి తన ఇంటికి వెళుతున్న సమయంలో గుమ్మలక్ష్మీపురం నుంచి పార్వతీపురం పార్వతీపురం వెళుతున్న మారుతి ఎర్టిగా వాహనం బలంగా ఢీకొట్టడంతో గాయాలయ్యాయి. వీరికి కురుపాం పీహెచ్‌సీకి తరలించీ ప్రాథమిక వైద్యం అందించారు. కురుపాం పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు నిర్వహిస్తున్నారు.

కలెక్టరేట్ స్పందన కు 90 అర్జీలు

విశాలాంధ్ర-పార్వతీపురం/పార్వతీపురం టౌన్: స్పందన కార్యక్రమాన్ని సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, సంయుక్త కలెక్టర్ ఓ. ఆనంద్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి పి.విష్ణు చరణ్, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. 90 దరఖాస్తులు స్పందన కార్యక్రమంలో అందాయి. సీతంపేట మండలం కె.పి.ఈత మానుగూడ గ్రామపంచాయతీ పరిధిలో గల తైలబుగూడ, నీలం గూడ గ్రామంలో చిన్నారులు చదువుకునేందుకు వీలుగా తైలబుగూడ గ్రామంలో ప్రాథమిక పాఠశాలను నిర్మించాలని ఎస్.ప్రియా, గ్రామస్తులు దరఖాస్తు అందజేశారు. కొమరాడ మండలం రావికోన గ్రామానికి కొత్త ఇల్లు స్థలాలకి ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని శాశ్వత గ్రామ కంఠం క్రింద రీ సర్వే చేసి రావికోన గ్రామ కంఠం పేరుతో పట్టాలు ఇప్పించాలని పి. ప్రవీణ్ కుమార్, గ్రామస్తులు కోరారు.పార్వతిపురం పట్నంలో 16వ వార్డుకి చెందిన సుజాతనగర్ కాలనీవాసులు వీధిలో ప్రభుత్వం నిర్మించిన మురుగునీటి కాలువలు పూడికు పోయాయని, పూడిక తీసి కాలువలను బాగు చేయించమని బి.గోవిందమ్మ అర్జీ అందజేశారు.సీతంపేట మండలం పెద్దగూడబ గ్రామపంచాయతీ జంపరకోట నుండి అచ్చుబ గ్రామాల మధ్య రోడ్డు పనులు నిలిపివేశారని, రోడ్డు పనులు పునరుద్ధరించమని గ్రామ సర్పంచ్ ఎస్.భాపయ్య, గ్రామస్తులు దరఖాస్తు అందజేశారు.కురపం మండలం తిత్తిరి గ్రామానికి చెందిన హెచ్. గోవింద్ మరియు గ్రామస్తులు గ్రామంలో సచివాలయాన్ని మరియు సెల్ టవర్ ని నిర్మించాలని కోరారు. బలిజిపేట మండలం పెద్ద పెంకి గ్రామానికి చెందిన విభిన్న ప్రతిభా వంతుడైన జి.గోపాల్ రావు మూడు చక్రాల బండి ఇప్పించాలని దరఖాస్తు అందజేశారు.పార్వతీపురం మండలం కొత్తవలస గ్రామానికి చెందిన వై.సుజాత గత రెండు సంవత్సరాలుగా రుణమాఫీ డబ్బులు జమ కావడం లేదని దరఖాస్తు అందజేశారు. కొమరాడ మండలం మార్కొండపుట్టి గ్రామ నిర్వాహితులు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో మంజూరై గృహ నిర్మాణ పనులు పూర్తి చేసుకున్న వారికి ఇల్లు బిల్లులు మంజూరు చేయాలని జి.త్రినాథ్, గ్రామస్తులు కోరారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి. జగన్నాథ రావు, జిల్లా పశుసంవర్ధక అధికారి ఏ.ఈశ్వరరావు, డిఆర్‌డిఏ ప్రి. కిరణ్ కుమార్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.జి.కృష్ణా, తదితరులు పాల్గొన్నారు.



మెర్జెడ్ అంగన్వాడి కేంద్రాలకు సర్దుబాటు ద్వారా తాత్కాలిక సూపర్‌వైజర్లు : కలెక్టర్ సూర్యకుమారి

విశాలాంధ్ర-విజయనగరం: ఇటీవల ప్రభుత్వ నిబంధనల మేరకు మెర్జ్ చేసిన అంగన్వాడీ కేంద్రాలలో సూపర్వైజర్ పోస్టులను సర్దుబాటు ద్వారా తాత్కాలికంగా నియమించినట్లు కలెక్టర్ సూర్యకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖ, విజయనగరం జిల్లా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన తాత్కాలిక సూపర్వైజర్ గ్రేడ్ 2 నియామకాలు నవంబర్ 1న వెలువడిన ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు నియమ, నిబంధనలను అనుసరి%శీ%చి ప్రస్తుతం అంగన్వాడీ కేంద్రాల విధులకు ఆటంకం లేకుండా మెర్జెడ్ అంగన్వాడి సెంటర్ లో పనిచేయుచున్న అంగన్వాడి కార్యకర్తలలో ఉన్నత విద్యఅర్హత ప్రాతిపదికన ఎంపిక జరిగిందని తెలిపారు. మెర్జెడ్ అంగన్వాడి సెంటర్ నందు కార్యకర్తలను తీసుకోవటం వల్ల అంగన్వాడి కేంద్రం విధులకు ఒకరు సెక్టార్ ఇన్ ఛార్జ్ యాక్టింగ్ సూపర్వైజర్, ప్రస్తుత నియామకం తాత్కాలిక నియామకం మాత్రమేనని తెలిపారు. సదరు తాత్కాలిక బాధ్యతలు సూపర్వైజర్ గా నివర్తిస్తున్న వారికి 5000 రూపాయలు ఎలెవన్స రూపంలో చెల్లించడం జరుగుతుందన్నారు.

జగనన్న ఇళ్ళు పేదలందరికీ కన్నీళ్లు

విశాలాంధ్ర-భోగాపురం: మండల కేంద్రంలో ఉన్న ప్రజలకు జగనన్న కాలనీ ఊరికి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో త్రాగడానికి ఉప్పునీరు దొరికే ప్రదేశం, అలాగే ముంపు ప్రాంతం అయినటువంటి నివాసయోగ్యంకాని ప్రదేశాన్ని కేటయించారు. అదికూడా ఒక రైతు కుటుంబానికు సంబంధించిన భూమిని లాక్కోన్నారని ఇప్పుడు ఆ రైతు కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకోవడంతో అక్కడ స్థలాలు మంజూరైన లబ్దిదారులకు ఇల్లు కట్టుకొనే అవకాశం లేకపోయిందని జనసేన పార్టీ నెల్లిమర్ల నియోజకవర్గ నాయకురాలు లోకం మాధవి అన్నారు. లబ్దిదారులకు తగవులు లేని భూమిని ఇవ్వాలి కానీ ఇలా వేరొకరు సాగుచేసున్నా భూమిని ఎలా కేటాయిస్తారన్నారు. వైసిపి నాయకులను ఇది న్యాయమేనా అని ఆ ప్రజల తరపున ప్రశ్నించారు. ఇక్కడ ఇల్లు మంజూరైన వాళ్ళకిన్యాయం జరిగే వరకు జనసేన పార్టీతరపున పోరాడతామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పల్ల రాంబాబు, పిడుగు జోగారావు, వెంకట్రావు, శ్రీను, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేషనల్ లైబ్రరీ వీక్ సెలబ్రేషన్స్ 2022 ఎంవిజీఆర్

విశాలాంధ్ర-డెంకాడ: ఎం.వి.జీ.ఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (ఏ) 2022 నవంబర్ 14న నేషనల్ లైబ్రరీ వీక్ 2022ను గుణాత్మక అభ్యాసం పట్ల ఎంతో ఉత్సాహంతో ప్రారంభించింది. ఈ సందర్భంగా డా. స్వామినాయుడు గురుగుబెల్లి, రిజిస్ట్రార్ ఇ/సి, జే.ఎన్.టీ.యు-గురజాడ, విజయనగరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డా. స్వామి నాయుడు గురుగుబెల్లి, రిజిస్ట్రార్ ఐ&సి జే.ఎన్.టీ.యు-గురజాడ, విజయనగరం, ఎం.వి.జీ.ఆర్ కళాశాల విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ సామాజిక మాధ్యమాలలో విలువైన సమయాన్ని వృథా చేయకుండా వ్యక్తిత్వాన్ని మరియు విద్యా ప్రమాణాలను పెంపొందించడానికి లెర్నింగ్ సెంటర్‌ను ఉపయోగించుకోవాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.వి.ఎల్. రాజు జ్ఞానం మరియు అప్లికేషన్లను పొందేందుకు పుస్తక పఠన అలవాట్ల ఆవశ్యకతను తెలియజేస్తూ, ఇది సంపూర్ణ మరియు గుణాత్మక అభ్యాసం వంటి విభిన్న ప్రయోజనాలకు దారి తీస్తుందిని, లైబ్రరీని అకడమిక్ పుస్తకాల కోసం వేరు చేయకూడదన్నారు కార్యక్రమంలో లైబ్రేరియన్ డా. కె.ఉమామహేష్ యాదవ్, కార్యక్రమ కో-ఆర్డినేటర్ బి. హరికుమార్, గ్రంథాలయ కమిటీ సభ్యులు, సిబ్బందితో పాటు అన్ని తరగతుల క్లాస్ రెప్రెసెంటేటివ్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

పోడు పట్టాలు మంజూరు చేయండి

వీరనారాయణం గ్రామ ఎస్సీల డిమాండ్

విశాలాంధ్ర-వేపాడ: ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు మంజూరు చేయాలని శృంగవరపుకోట మండలానికి చెందిన వీరనారాయణ గ్రామ ఎస్సీలు డిమాండ్ చేస్తున్నారు. గ్రామ రెవెన్యూలోని సర్వేనెంబర్ 1/32లో గల సుమారు ఆరు ఎకరాల 95 సెంట్ల భూమిని గ్రామానికి చెందిన 15మంది ఎస్సీ కుటుంబాల వారు సాగు చేసుకుంటున్నామని పొట్నూరు ప్రతాపు,బసవ సింహాచలం,పొట్నూరుఈశ్వరరావు,మునూరు గౌరీసు,నెక్కిడాపు అడివమ్మ, ఎర్రవరపు అప్పారావు తదితరులు తెలిపారు. తాత,తండ్రుల నుండి అదే భూములలో మామిడి జీడి తదితర పండ్ల తోటలను పెంచుకొని జీవిస్తున్నామని వారు తెలిపారు. ఇదిలా ఉంటే సోమవారం అటవీశాఖ అధికారులు రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించడం బాధను కల్పిస్తుందని వారు వాపోయారు.ఏనాటి నుంచో సాగు చేసుకుంటున్న భూములను అటవీశాఖ అధికారులు ఎప్పటికప్పుడు జాయింట్ సర్వే పేరుతో సర్వేలు నిర్వహించడం తమకు ఆందోళన కలిగిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో గిరిజనులు, ఎస్సీలు సాగు చేస్తున్న వేలకొద్ది హెక్టార్ల అటవీ భూములకు పోడి పట్టాల మంజూరు చేశారు కానీ మాకు మాత్రం జిల్లా అధికారులు ఎందుకు పోడు పట్టాల మంజూరు చేయలేదో,అర్థం కావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు అదే భూమిని జీవనాధారంగా చేసుకొని బ్రతుకుతున్నామని మా జీవధాన జీవనాధారాన్ని మాకు చెందేలా పోడు పట్టాలు మంజూరు చేసి 15 కుటుంబాల ఎస్సీలకు జీవనాధారం కల్పించాలని వారంతా ముక్తకంఠంతో కోరుతున్నారు. గ్రామస్థాయిలో సర్పంచ్ ఎంపీటీసీ సభ్యులు ప్రోత్సాహం ఉన్నప్పటికీ రెవెన్యూ,ఫారెస్ట్ అధికారులు పట్టాలు ఎందుకు మంజూరు చేయడం లేదో అర్థం కావడం లేదని వారు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా, నియోజకవర్గ పాలకులు,అధికారులు స్పందించి 15 కుటుంబాల ఎస్సీలకు పోడు పట్టాలు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బోజంకి గోవింద,మాజీ సర్పంచ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలలదినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాలలో సోమవారం బాలలదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కోటసీతారాంపురం గ్రామంలో హెచ్ఎం చుక్క శ్రీదేవి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. నిడగల్లు ఉన్నతపాఠశాలలో బాలలదినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.నిడగల్లు ఉన్నతపాఠశాలలో విద్యార్థులకు, ఆటల పోటీలు, వక్తృత్వ, వ్యాసరచన, చిత్రలేఖన పోటీలను నిర్వహించారు . ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మరడాన శివున్నాయుడు, పాఠశాల చైర్మన్ వెన్నెల తిరుపతిరావు, పోటీలలో విజేతలుగా నిలచిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులను, మిఠాయిలను ప్రదానం చేశారు.

ఆర్ బి కే ల ద్వారా ధాన్యం కొనుగోలు

విశాలాంధ్ర-బెలగాం: రైతు భరోసా కేంద్రాల ద్వారా దాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలు జిల్లాలో ఏర్పాటు పై జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సోమ వారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పోస్టర్ ను విడుదల చేశారు. జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి.విష్ణు చరణ్, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.డి.నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న క్రీడా సంబరాలు గోడపత్రిక విడుదల

విశాలాంధ్ర బెలగాం: జగనన్న క్రీడా సంబరాల పోస్టర్ ను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సోమ వారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పోస్టర్ ను విడుదలచేశారు. జేసీ ఓ.ఆనంద్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి.విష్ణు చరణ్, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు, జిల్లా విద్యాశాఖ అధికారి డా.ఎస్. డి.వి.రమణ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డి. మంజులవాణి, జిల్లా క్రీడల చీఫ్ కోచ్ ఎన్. వేంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

ఉజ్వల భవిత కు గ్రంధాలయాలు దోహదం

మంచి పుస్తకం మనిషి జీవితంలో గొప్ప మార్పు

జెడ్పీ ఛైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: వంచి పుస్తకాలు, మనిషి జీవితంలో గొప్ప మార్పును తీసుకువస్తాయని జెడ్‌పి ఛైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. ప్రతీఒక్కరూ పుస్తక పఠనాన్ని అవవర్చుకోవాలని కోరారు. 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను, స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్‌పి ఛైర్మన్ మాట్లాడుతూ, పిల్లలకు చదువుతో పాటు సమాజం పట్ల అవగాహన అవసరమని అన్నారు. గ్రంథాలయాల్లో మరిన్ని మౌలిక వసతులను కల్పించి, మంచి పుస్తకాలను అందుబాటులో ఉంచుతామని చెప్పారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రెడ్డి పద్మావతి మాట్లాడుతూ పిల్లల్లో పుస్తక పఠనాన్ని ప్రోత్సహించాలని కోరారు. బాలల దినోత్సవం సందర్భంగా, జిల్లాకు చెందిన బాల క్రీడాకారుడు, స్కేటింగ్‌లో విశేష ప్రతిభ చూపుతున్న సాయి కౌషిక్‌ను జ్ఞాపికతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డిఇఓ కె.వెంకటేశ్వరరావు, జిల్లా గ్రంథాలయసంస్థ కార్యదర్శి ఎన్.లలిత, డాక్టర్ ఎ.గోపాలరావు, పసుమర్తి సన్యాసిరావు తదితర ప్రముఖులు, పాల్గొన్నారు.

విజయనగరం క్రైమ్ : జిల్లా గ్రంథాలయ సేవా సంఘం ఆధ్వర్యంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆ సంఘం ఆధ్వర్యంలో మయూరి జంక్షన్ నుండి ఎస్వీయన్, మయూర హోటల్ మీదుగా మయూరి జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. నేషనల్ స్కూల్ విద్యార్థులు గ్రంథాలయ నినాదాలు గల ఫ్ల కార్డులు, జాతీయ జెండాలు చేతబట్టి ర్యాలీ లో పాల్గొన్నారు. అనంతరం ఆ సంఘ అధ్యక్షులు నాలుగెస్సులరాజు, ప్రధాన కార్యదర్శి కె.దయానంద్ లు మాట్లాడుతూ నవంబర్ 14 నుండి 20 వరకు గ్రంథాలయ వారోత్సవాలు దేశ వ్యాప్తంగా జరుగుతాయని, అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచర్ల, పాతూరి, జయంతి రామలక్ష్మణ మూర్తి లాంటి ఎంతోమంది మహనీయులు గ్రంథా లయల కోసం ఎనలేని కృషి చేసారని, వారి కృషి ఫలితంగా గ్రంథాలయాలు చాలావరకు అందుబాటులోకి వచ్చాయని, వారిని స్ఫూర్తిగా తీసుకొని గత కొన్నేళ్లుగా జిల్లాలో సంఘం పనిచేస్తుందని అన్నారు. కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపకులు అబ్దుల్ రవూఫ్, మాజీ కార్యదర్శి ఆర్. బాలకృష్ణ, మండల కన్వీనర్ బొడ్డు రామారావు, సంఘ నాయకులు మమ్ముల తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

బొండపల్లి: మండల కేంద్రంలో గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ వారోత్సవాలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం టి సన్యాసి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. గ్రంథాలయ అధికారి కమల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో తెలుగు ఉపాధ్యాయులు మహేష్ విద్యార్థులు పాల్గొన్నారు:

గజపతినగరం: ఉజ్వల భవితకు గ్రంథాలయాలు దోహద పడతాయని గజపతినగరం పంచాయతీ ఉప సర్పంచ్ కర్రి రామానాయుడు అన్నారు. సోమవారం గజపతినగరం శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి స్వప్న ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాలు కార్యక్రమాన్ని కర్రి రాము నాయుడు ప్రారంభించారు. గ్రంథాలయ అధికారి స్వప్న మాట్లాడుతూ వారం రోజులు పాటు రోజుకొక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అంతకుముందు సరస్వతి దేవి జవహర్లాల్ నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు కర్రి నానాజీ విశ్రాంత ఉద్యోగులు ఆర్

55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

సూర్యనారాయణ త్రినాధరావు చందక కృష్ణ గజపతినగరం పంచాయతీ ఈవో రమణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

సీతం కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభం జరిగింది. ఈ వారోత్సవాలు నవంబర్ 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు జరుపబడును. వారోత్సవాలలో భాగంగా మొదటి రోజు ఉపాధ్యాయలకి మరియు విద్యార్థులకి క్విజ్ నిర్వహించారు. స్థానిక గాజులరేగ లో గల ప్రభుత్వ పాఠశాలలో 500 వరకు విద్యార్థులకి పుస్తకాలను పంచిపెట్టారు. గ్రంథాలయల యొక్క విశిష్టత ను వివరిస్తూ తరచు గ్రంథాలయాలను వినియోగించు కోవటం వలన మనం కోరుకున్నది సాధించవచ్చు అని సీతం ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డా.ఎం.శశిభూషణరావు అన్నారు. సత్య కళాశాలల సెక్రటరీ & కరెస్పాండంట్ డా. బొత్స ఝాన్సీ లక్ష్మి, చైర్మన్ బొత్స సత్యన్నారాయణ తమ అభినందనలతో సందేశాలు పంపించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.డి. వి. వి. రామ్మూర్తి, లైబ్రరియన్ డా.ఎల్. సత్యవతి మరియు సీతం లైబ్రరీ కమిటీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

తెర్లాం/ భాడంగి: బాడంగిలో గ్రంధా లయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూల మాలతో అలంకరించి, జ్యోతి ప్రజ్వలన మండల ప్రజా ప్రతినిధులు జడ్పీటీసీ, సర్పంచ్, ఎంపీటీసీ, వైస్ ఎంపీపీ చేతుల మీదుగా జరిగింది. అనంతరం జడ్పీటీసీ రామారావు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. గ్రంధాలయాధికారి దుర్గా ప్రసాద్ బాడంగి గ్రంధాలయానికి చేస్తున్న సేవలను కొనియాడారు. గ్రంధాలయాధికారి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ బాడంగి గ్రంధాలయంలో పోటీ పరీక్షల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో అన్నీ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు జడ్పీటీసీ రామా రావు, సర్పంచ్ రమేష్, వైస్ ఎంపీపీ భాస్కరరావు, ఎంపీటీసీ శ్రీను ఉపాధ్యాయులు మోహన రావు, దాలినాయుడు, రవి,సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

కొత్తవలస: స్థానిక గ్రంథాలయ శాఖ లో 75వ, గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించినట్లు గ్రంథాలయ శాఖ అధికారి ఎమ్. రామలక్ష్మి తెలిపారు. ఈ నెల 14 నుండి 22 వరకు వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పిల్లలకు దిశ చట్టం పై అవగాహన, కళలు, సాంస్కృతిక కార్య క్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు.

చీపురుపల్లి : విద్యార్థి స్థాయి నుండే గ్రంథాలయాలు ఊపయోగించుకోవాలని.. ఆశయ సంస్థ అధ్యక్షులు రెడ్డి రమణ అన్నారు. చీపురుపల్లి జి.అగ్రహారంలో ఆశయ యూత్ అసోసియేషన్, ఆశయ రూరల్ లైబ్రరీ వారి ఆధ్వర్యంలో జి. అగ్రహారంలో పాఠశాల ఆవరణలో గ్రంథాలయ వారోత్సవాలు,బాలల దినోత్సవం కార్యక్రమం జరిగాయి. కార్యక్రమంలో ముఖ్య అతిగా జి.అగ్రహారం. పాఠశాల హెచ్ఎం చేతులు మీదగా. భారతదేశ మొదటి ప్రధానమంత్రి. నెహ్రూ చిత్ర పటానికి పుష్ప మాలతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు రమేష్ గ్రంథాలయం పాఠకులు విద్యార్థులు పాల్గొన్నారు.

సాలూరు టౌన్ : ఈనాటి బాలలు రేపటి పౌరులుగా క్రమశిక్షణతో చదువుకొని ఉన్న స్థాయికి చేరుకోవాలి సాలూరు పట్టణ ఎస్సై పాపారావు పేర్కొన్నారు. సాలూరు సోమవారం పట్టణంలో మీకై.. మేము వెల్ఫేర్ అసోసియేషన్, శ్రీ గౌరమ్మ చారిబుల్ ట్రస్ట్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల సంయుక్తంగా ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సాలూరు పట్టణ ఎస్సై పాపారావు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల రథసారథి సీఎం జగన్మోహన్ రెడ్డి

ఎమ్మెల్యే బడ్డుకొండ

విశాలాంధ్ర-డెంకాడ: అణగారిన వర్గాల ఆశాజ్యోతి పేద ప్రజల సంక్షేమ పథకాల రథ సారథి పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని జనాలు జేజేలు పలుకుతున్నారని నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే బడ్డుకొండ. అప్పలనాయుడు అన్నారు. డెంకాడ మండలంలోని అక్కివరం గ్రామపం చాయతీలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకి గ్రామ సర్పంచ్ కంది కిరణ్ కుమార్ ఎఫ్ ఎస్ సి ఎస్ చైర్మన్ బాలి సత్యనారాయణ కంది త్రిమూర్తి పతివాడ సత్యనారాయణ అధ్యక్షతన ఎమ్మెల్యేకి ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ముందుగా గ్రామ సచివాలయ సిబ్బంది గ్రామ వాలంటీర్లతో లబ్దిదారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వార్డులో ఇంకేమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకొని రావాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు వైసీపీ పిన్నింటి తమ్మునాయుడు ఏఎంసి వైస్ చైర్మన్ చింతపల్లి రామ్మూర్తి ఈవో పీ ఆర్ డి అప్పలనాయుడు ఆర్ ఐ వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సర్పంచులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో శివాలయాలకు పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర-బొండపల్లి : మండలంలోని గద్ద పేట బండపల్లిలోని మధ్యలో ఉన్న భ్రమరాంబిక మల్లికార్జున మాధవ లింగేశ్వర దేవాలయానికి కనీ వినిరీతిలో వేలాది మంది భక్తులు పోటెత్తారు. కార్తీక మాసం మూడో సోమవారం కావడంతో ఉదయం మూడు గంటల నుండి భక్తులు తండోపతండాలుగా తరలి వెళ్లి శివునికి అభిషేకాలు పూజలు నిర్వహించారు. ఈ మేరకు ఆలయ నిర్వహకులు ఏర్పాట్లు చేయడం జరిగింది. కాగా శివాలయానికి వచ్చిన సుమారు 7వేల మందికి %దీశీఅఋుజుఋుశ్రీశ్రీఱ% గ్రామానికి చెందిన చలుమూరి సూర్యనారాయణ కుమారుడు చలుమూరి శరత్ బాబు ఇందిర దంపతు లు చలుమూరు దేవుడు అప్పారావు కుమారుడు చలమూరి రవి శేఖర్, ఉమా దంపతులు చలుమూరి కృష్ణలు అన్నప్రసాద గావించారు. ఎం కొత్తవలస దేవుపల్లి గొట్టలం నిలివాడ తదితర గ్రామాల్లో శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా బ్రహ్మకుమారీస్ వారు ఏర్పాటు చేసిన జ్యోతిర్లింగాల దివ్య దర్శనం భక్తులను ఆకట్టుకుంది

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర

విశాలాంధ్ర-మెంటాడ: అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని రాష్ట్ర ఉపముఖ్య మంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్నదొర పేర్కొన్నారు. సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కైలాం,అమరాయివలస గ్రామాల్లో చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేదో ఆయన అడిగి తెలుసుకున్నారు.ఆయా గ్రామాలలో రాజనన్నదొరకు పూలమాలలతో, పుష్పాలు ఆయనపై వెదజల్లుతూ తమ భక్తిని చాటుకుని ప్రజలు బ్రహ్మరథం పట్టారు.

తహశీల్దార్ పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి

ప్రభుత్వ కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో మండల తహాశీల్దార్ ఆదిబాబు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి నిర్లక్ష్యం గా వ్యవహారించడంపై మంత్రి రాజన్నదొర ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ క్రమశిక్షణ చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రెడ్డి సన్యాసినాయుడు,జెడ్ పిటిసి అధికార ప్రతినిధి లెంక రత్నాకర్ నాయుడు,కైలాం,అమరాయివలస లసర్పంచ్ లు గండి శ్యామలాదేవి, వై అప్పన్న, ఎంపిడిఓ పి.త్రివిక్రమ్ రావు, హౌసింగ్ఏఇ దేవిడ్ ప్రసన్న కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశంకు హాజరు కావాలి

విశాలాంధ్ర-గరివిడి: మంగళవారం ఉదయం 10 గంటలకు గరివిడి మండల పరిషత్ కార్యాలయంలో జనరల్ బాడీ సమావేశం అవుతుందని స్థానిక ఎంపీపీ మీసాల విజయలక్ష్మి ఓ ప్రకటనలో కోరారు. ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా మంత్రి బొత్స సత్యనారాయణ, జిల్లా పరిషత్ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, విజయ నగరం పార్లమెంటు సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, స్థానిక జడ్పిటిసి సభ్యులు వాకాడ శ్రీనివాసరావు వస్తున్నారు. కావున మండలంలో గల సొసైటీ అధ్యక్షులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పార్టీకి విధేయులు, మండల స్థాయి అన్ని శాఖలకు చెందిన అధికారులు, పత్రిక విలేకర్లు అందరూ కార్యక్రమం కు హాజరు అయ్యి విజయవంతం చేయవలసిందిగా కోరారు.

ప్రాధమిక స్థాయిలో సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: ప్రాథమిక స్థాయిలో కేసులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి కే.వి. రాజేంద్రనాథ్ రెడ్డి జిల్లా పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ మహిళలపై జరిగే నేరాలు, పోక్సో కేసుల్లో దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేయాలని, కోర్టుల్లో అభియోగ పత్రాలను సకాలంలో దాఖలు చేసి, త్వరితగతిన ప్రాసిక్యూషను పూర్తిచేసి, నిందితులు శిక్షింపబడే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామ స్థాయిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగే సమస్యలను ప్రాథమిక స్థాయిలోనే గుర్తించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. సకాలంలో చర్యలు చేపట్టకుంటే చిన్న సమస్యలే పెద్దవిగా మారి, హత్యాయత్నాలు, హత్యలు, కొట్లాటలు జరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. కావున, మహిళా సంరక్షణ పోలీసుల సహకారంతో క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించాలని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వైట్ కాలర్ నేరాలు, లోన్ యాప్లు, సైబరు మోసాల నియంత్రణకు గ్రామ స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు పెద్ద ఎత్తున చర్యలు చేపట్టాలని, ముఖ్య కూడళ్ళు, బస్టాండులు, రైల్వే స్టేషన్లు వద్ద పోస్టర్లు, బ్యానర్లు, హోర్డింగులను ఏర్పాటు చేయాలని అధికారులను రాష్ట్ర డిజిపి ఆదేశించారు. రహదారి భద్రతను పాటించే విధంగా వాహనదారులకు, ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించాలన్నారు. ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ ల వద్ద వాహనదారులకు కనిపించే విధంగా పెద్ద సైజులో కాషనరీ బోర్డులను, స్టాపర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ ఏడాది లోక్ అదాలత్ ద్వారా 2,200 పైబడి కేసులను రాజీ అయ్యే విధంగా చేయడం ద్వారా 40శాతం కేసులను దర్యాప్తు దశలోనే డిస్పోజ్ చేసిన జిల్లా పోలీసులను రాష్ట్ర డిజిపి అభినందించారు. అదే విధంగా రవి జ్యూవలరీ షాపులో జరిగిన చోరీని 24గంటల వ్యవధిలోనే చేధించుటలో పోలీసులు ప్రతిభను రాష్ట్ర డిజిపి అభినందించారు. ఈ కేసులో ప్రతిభ కనబర్చిన అధికారులకు రివార్డులను అందజేసేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో శాంతిభద్రత విభాగం అదనపు డిజి డా. రవిశంకర్ అయ్యన్నార్, విశాఖ రేంజ్ డిఐజి ఎస్.హరికృష్ణ, ఎస్పీ ఎం. దీపిక పాటిల్, ఎస్ఈబి అదనపు ఎస్పీ ఎన్.శ్రీదేవీరావు, ఎఆర్ అదనపు ఎస్పీ ఎంఎం. సోల్మన్, డిఎస్పీలు ఆర్.శ్రీనివాసరావు, బి.మోహనరావు, ఎల్.మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో బాధ్యతగా మెలగాలి

ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు

విశాలాంధ్ర-వేపాడ : సచివాలయ సిబ్బంది విధి నిర్వహణలో బాధ్యతతో మెలిగి ప్రజలకు సకాలంలో తమ సేవలను అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రికి మంచి పేరు తీసుకురావాలని ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు (సతీష్) అన్నారు. సోమవారం మండలంలోని సింగరాయి గ్రామ సచివాలయంను ఆయన ఆకస్మికంగా సందర్శించి సచివాలయ సిబ్బంది, ఉద్యోగులతో రివ్యూ నిర్వహించారు. అనంతరం అంగన్వడి కేంద్రాన్ని సందర్శించి ప్రభుత్వం నుంచి అందిస్తున్న పౌష్టికాహారం పిల్లలకు ఏవిధంగా అందిస్తారో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ అడపా ఈశ్వర రావు, సర్పంచ్ నిరుజోగి వెంకటరావు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఇన్చార్జి తాసిల్దారు రమేష్

విశాలాంధ్ర-దత్తిరాజేరు : రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మండలంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఇన్చార్జి తాసిల్దారు పి. రమేష్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు మౌలిక వసతులు మరుగుదొడ్లు, ఎలక్ట్రికల్, వికలాంగులకు ర్యాంప్స్ ఉన్నాయా లేవని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్.కోట ఆర్టీసీ డిపో, కాంప్లెక్స్ ను సందర్శించిన జోనల్ చైర్మన్..

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎస్.కోట ఆర్టీసీ డిపో, కాంప్లెక్స్ ను జోన్-1 జోనల్ చైర్మన్ జి.బంగారమ్మ సోమవారం సందర్శించారు. డిపోలోని అన్ని సెక్షన్లు పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. ఆర్టీసీ ఉద్యోగులతో నిర్వహించిన సమావేశంలో డిపో మేనేజర్ కె.రమేష్, యూనియన్ నాయకులు రాజు, కోటి తదితరులు జోనల్ చైర్మన్ బంగారమ్మను దుస్సాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేనేజర్ రమేష్ ఎస్.కోట డిపో ఆదాయం, సెక్షన్ల వారీగా పనిచేస్తున్న ఉద్యోగుల వివరాలు తెలియజేసారు. ఏజెన్సీకి ముఖద్వారంగా ఉన్న ఎస్.కోట డిపోకు కొత్తగా పల్లె వెలుగు, ఆల్ట్రా డీలక్స్, ఎక్స్ప్రెస్ బస్సులను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, ట్రాఫిక్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది, గ్యారేజీ సిబ్బంది, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదాతలు ముందుకు రావాలి.....

విశాలాంధ్ర-బెలగాం : ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడేందుకు రక్తదానం చేసేందుకు దాతలు ముందుకు రావాలని పార్వతీపురం మన్యం జిల్లా ఆసుపత్రి సూపరెంటెండెంట్ డాక్టర్ బి. వాగ్దేవి కోరారు. ఆమె విలేకరులతో మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రికి వస్తున్న గర్భిణులకు ప్రసవ సమయంలో నెగిటివ్ గ్రూపుల రక్తం దొరకక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, కొన్ని సందర్భాలలో రక్తదాతలు అందుబాటులో లేకపోవడంతో ప్రాణాపాయ స్థితికి చేరుకుంటున్నారని అన్నారు. అత్యవసర పరిస్థితిని అధిగమించేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా ప్రతి రోజు ఉదయం 10 గంటలకు నెగిటివ్ గ్రూపులున్న రక్తదాతలు ప్రభుత్వ ఆసుపత్రిలో తమ పేర్లను నమోదు చేయవలసినదిగా కోరారు. జిల్లా ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేసి మరొకరి ప్రాణాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

జిల్లా స్త్రీ శిశు సంక్షేమ పిడి శాంతకుమారి

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా బాలల హక్కుల వారోత్సవాలను జిల్లా ఫోరమ్ ఫర్ చైల్డ్ రైట్స్ గ్రూప్ ఆధ్వర్యంలో సోమవారం మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో న జరిగింది. ఈ సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శాంతకుమారి చేతులమీదుగా "సమానత్వం సమ్మిళితం బాలల అందరికీ అందిద్దాం" అనే గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ శాంత కుమారి మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యతని అన్నారు. వివక్ష లేకుండా బాలల అందరికీ బాలల హక్కులను అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. చైల్డ్ రైట్స్ ఫోరమ్ జిల్లా చైర్మన్ పి చిట్టిబాబు మాట్లాడుతూ బాలల హక్కులపై విస్తృతమైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. హక్కులపై నవంబర్ 14 నుండి 20 వరకు దస్తర్ చైల్డ్ రైట్స్ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలను జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ అరసవిల్లి నాయుడు,శిశు గృహ మేనేజర్, సమాజ చైతన్య స్వచ్ఛంద సేవాసంస్థ కోఆర్డినేటర్ కె.వరలక్ష్మి, డిబిఎస్‌యు సంస్థ ప్రతినిధి పి.శివప్రసాద్,పారా సంస్థ కో ఆర్డినేటర్స్ ఎన్ వరప్రసాద్,ఎస్ కాలిబాబు, ఆశా సంస్థ అధ్యక్షులు బొంగా భానుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కులను పరిరక్షిద్దాం

విజయనగరం రూరల్: విజయ నగరం ఆనంద గజపతి ఆడిటోరియంలో సాయి ఫౌండేషన్ మరియు విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల దినోత్సవం వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మజ్జి శ్రీనివాసరావు. పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన పలు ప్రదర్శనలను వీక్షించిన అనంతరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులకు ముందుగా బాలల దినోత్సవం తెలుపుతూ విద్యార్థుల కోసం ఎన్నడూ లేని విధంగా ఈ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. బాలల హక్కులను పరిరక్షించాలన్నారు. కార్యక్రమాల్లో మేయర్ వి విజయలక్ష్మి డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి. నగర కార్పొరేటర్లు విద్యాశాఖ అధికారులు అధ్యాపకులు వివిధ పాఠశాల నుంచి వచ్చిన విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

దత్తిరాజేరు: మండలం దత్తి గ్రామంలో రూరల్ డవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ అర్. డి. డబ్ల్యు. యస్. సేవా సంస్థ అధ్వర్యం లో బాలల దినోత్సవ వేడుకలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సేవా సంస్థ డైరెక్టర్ ఊహ మహంతి బాలల హక్కులు మరియు వాటి ప్రాధాన్యత గూర్చి బాలికలకు అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా బాలికలకు ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు, డ్రాయింగ్ పోటీలను నిర్వహించి విజేతలందరికి బహుమతులను అందజేశారు. ఈ కార్యాక్రమం లో సంస్థ కార్యదర్శి డా. సురేష్ మహంతి, సంస్థ సిబ్బంది మరియు వివిధ గ్రామాల నుంచి వచ్చిన బాల బాలికలు పాల్గొన్నారు.

గాయత్రీ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు

విజయనగరం టౌన్ : పట్టణంలో తోట పాలెం లో ఉన్న గాయత్రి టెక్నో స్కూల్ లో సోమవారం జవహర్ లాల్ జయంతి(బాలల దినోత్సవాన్ని) జరుపుకొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల సంచాలకులు అల్లు ఆదినారాయణ, అల్లు నరేంద్ర మాట్లాడుతూ జవహర్ నెహ్రూ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాలలో ..

పట్టణంలో రింగ్ రోడ్డు వద్ద ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంతీయ సంచాలకులు మాట్లాడుతూ ఆటపాటలతో ఆనందోత్సాలతో గడిపే బాల్యం భవిష్యత్తులో విద్యార్థి ఉత్తమ పౌరునిగా, మంచి విద్యార్థిగా ఎదగడానికి దోహదపడుతుందని అన్నారు అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీధర్ బాబు అంతర్జాతీయ బాలల దినోత్సవం వేడుకల వివరాలను తెలియపరిచారు. సిఆర్పిఎఫ్ జిల్లా అధ్యక్షులు సత్తి అచ్చిరెడ్డి, ఏపీ బాలల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు, కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, మహిళా శిశు సంక్షేమ శాఖ పథక సంచాలకులు శాంత కుమారి, తదితరులు పాల్గొన్నారు

వేపాడ: నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు (సతీష్) అన్నారు.సోమవారం జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా సింగరాయి గ్రామంలో గల పాఠశాలను ఆయన సందర్శించారు. కార్యక్రమంలో ఆయనతోపాటు వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు గ్రామ సర్పంచ్ నిరుజోగి వెంకట్రావు పాఠశాల ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొన్నారు

నారాయణ పాఠశాలలో ...

విజయనగరం టౌన్ : పట్టణంలో రింగు రోడ్డు వద్ద ఉన్న నారాయణ పాఠశాలలో సోమవారం జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు వేడుకలను సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రధానోపాధ్యాయులు ప్రభావతి దేవి, హై స్కూల్ కోఆర్డినేటర్ రాజేష్ హాజరయ్యారు. ముందుగా జ్యోతిప్రజవలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.హెచ్ఎం ప్రభావతి దేవి మాట్లాడుతూ విద్యార్థులంతా జవహర్లాల్ నెహ్రూ అశేసాధనకు కృషి చేయాలన్నారు. అనంతరం చాచా నెహ్రూ వేషధారణతో ,సంస్కృతక కార్యక్రమాలను నిర్వహించారు.